RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 147 ఆదివారం మార్చి 23 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# ప్రజాసేవే లక్ష్యంగా

# కె.ధర్మచందు











**-పోలీస్ డిపార్ట్మెంట్ అంటే ప్రాణంతో సమానంగా ప్రేమించారు.**

**- ఎన్ సి సి కి జాయిన్ అవుదాం అని వెళితే అవకాశం లేదు**

**-2020లో ఆంధ్రప్రదేశ్ పోలీస్ డిపార్ట్మెంట్ లో స్పెషల్ పోలీస్ గా ఉద్యోగ బాధ్యత**

**-గంజాయి,ఇసుక,ఎర్రచందనం ,అక్రమరవాణాకు అడ్డుకట్ట ఉక్కుపాదం**

**-ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ లో స్టేట్ సెక్రటరీగా బాధ్యతలు కె.ధర్మచంద్**

మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:కె ధర్మచంద్ తిరుపతి జిల్లా వాసి 2018 లో శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల (మోహన్ బాబు కాలేజీ లో ) సివిల్ ఇంజనీరింగ్ పూర్తి అయ్యింది.చిన్నప్పుడు నుంచి అతనికి పోలీస్ డిపార్ట్మెంట్ అంటే ప్రాణంతో సమానంగా ప్రేమించారు. కాలేజ్ చదివే సమయం లో ఎన్ సి సి కి జాయిన్ అవుదాం అని వెళితే అవకాశం దొరకలేదు. అదే ఓపికతో ముందుకు వెళ్లాడు 2020వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ డిపార్ట్మెంట్ లో స్పెషల్ పోలీస్ గా ఉద్యోగ బాధ్యత స్వీకరించడమైనది.విధినిర్వహణలో భాగంగా గంజాయి,ఇసుక,ఎర్రచందనం మొదలగు అక్రమరవాణాకు అడ్డుకట్ట వేయడంలో ఉక్కుపాదం మోపడం జరిగింది. పోలీస్ శాఖ అప్పగించిన విధులను శ్రద్ధతో అంతఃకరణ శుద్ధితో నిరవహించి పై అధికారుల ప్రశంసలను పొదందడం జరిగింది.ఈ నేపథ్యంలో 2022 వ సంవత్సరములో ఒక జీవో హొల్డ్ చెయ్యడం వలన స్పెషల్ పోలీసులకి తీరని అన్యాయం జరిగినది.ఇందులో భాగంగా అతను 2024వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ లో స్టేట్ సెక్రటరీగా బాధ్యతలు తీసుకొని మా వాళ్ళసమస్యల పరిష్కారం కోసం నేను ప్రభుత్వంతో చర్చలతో అలుపెరగని యోధుడిలా అవిశ్రాంత పోరాటం చేశారు మరియు చేస్తున్నారు. ఏ పార్టీకి అతీతం కాదు ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు ప్రజలందరూ కూడా పోలీస్ శాఖ ని గౌరవించండి.పోలీస్ అనేది వ్యవస్థ కాదు బాధ్యత. పోలీస్ అంటే సిఎం అనే చీఫ్ మినిస్టర్ నుంచి సీఎం అనే కామన్ మాన్ వరకు అందరికి కావాలి. ఏ దేశానికైనా ఏ రాజ్యానికి అయినా చివరకు సాధారణ మనిషికి కూడా రక్షణ అవసరం.ఇందులో భాగంగా పోలీస్ శాఖ కఠోర శ్రమతో ఒక రక్షణకవచం ల విధులను నిర్వర్తిస్తారు.జైహింద్.